మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 13.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 219 ‖ వెల (Price) రూ.6.50


## మార్కెట్ కిర్రాక్ షో



ఆల్ టైమ్ హై రికార్డులతో హోరెత్తించిన సూచీలు

సెన్సెక్స్ 847, నిఫ్టీ 247 పాయింట్లు వృద్ధి

373 లక్షల కోట్లకు మదుపరుల సంపద

› 11

## ఎద్దును చంపిందని పులి హతం



వీడిన పెద్దపులి మృతి మిస్టరీ

ముగ్గురు నిందితుల గుర్తింపు

విషప్రయోగం చేసినట్టు అంగీకారం

› 5

విదియ


శనివారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 6-00. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శిశిర ఋతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: విదియ ఉదయం 11-11 వరకు. నక్షత్రం: శ్రవణం పగలు 12-49 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-25 నుంచి సాయంత్రం 5-52 వరకు. రాహుకాలం: ఉదయం 9-37 నుంచి ఉదయం 11-00 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-50 నుంచి ఉదయం 7-34 వరకు. అమృతకాలం: రాత్రి 1-02 నుంచి రాత్రి 2-28 వరకు.

వియ్ వాంట్ జస్టిస్




**ఆకుపచ్చ ఆందోళన**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీకి చెందిన 100 ఎకరాల భూమిని కొత్త హైకోర్టు నిర్మాణం కోసం కేటాయించడాన్ని నిరసిస్తూ విద్యార్థుల ఆందోళన రోజురోజుకూ తీవ్రమవుతున్నది. జీవవైవిధ్యానికి ఆలవాలంగా ఉన్న భూములను కేటాయిస్తూ జారీ చేసిన జీవో-55ని రద్దు చేయాలని నినదిస్తూ హైదరాబాద్‌లో విద్యార్థులు అగ్రి వర్సిటీ ప్రధాన గేటు వద్ద బైఠాయించారు. తరగతులు బహిష్కరించి, బయోడైవర్సిటీ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ఆందోళనకు మద్దతుగా ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు భారీ ప్రదర్శన చేపట్టారు.




**ప్రజాగ్రహ భవన్**

హైదరాబాద్‌లోని ప్రజాభవన్.. ప్రజాందోళనకు వేదికగా మారింది. శుక్రవారం అటు నిరుద్యోగులు, ఇటు మధ్యాహ్న భోజన వర్కర్లు నిరసనకు దిగారు. ప్రజాభవన్ లోపల బైఠాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యోగాల భర్తీని చేపట్టాలని యువత, నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను, జీతాలను వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. మరోవైపు కానిస్టేబుల్ అభ్యర్థులు జీవో46 రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అధికారంలోకి వస్తే జీవో రద్దు చేస్తామన్న రేవంత్.. తన మాటను నిలబెట్టుకోవాలంటూ నినదించారు.

> కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం ఇవ్వాలనే సదుద్దేశంతో ఉన్నా.. ప్రభుత్వం రెచ్చగొట్టడం వల్లే రంగంలోకి దిగాల్సి వచ్చింది. గవర్నర్ ప్రసంగం ద్వారా ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ కవ్వింపు చర్యలకు పాల్పడింది. ప్రభుత్వం అసత్యాలు చెబితే ఎండగట్టాల్సిన బాధ్యత మాపై ఉన్నది. అందుకే ప్రభుత్వ శ్వేతపత్రాలకు ప్రతిగా స్వేదపత్రం విడుదల చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారు. - కేటీఆర్

# పూర్తి బాధ్యత నాదే



**పార్టీలో అన్నిస్థాయిలో సమన్వయలోపం.. సంస్థాగతంగా నిర్మాణం చేపట్టి ఉండాల్సింది**

**పార్టీ చుట్టూ ఎమ్మెల్యేలు తిరిగే విధానం తెస్తాం.. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించం**

**రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో తప్పు చేశారని అనొద్దు.. వారే రెండుసార్లు అవకాశమిచ్చారు**

**కాంగ్రెస్ రెచ్చగొట్టే వైఖరి వల్లే రంగంలోకి దిగాం.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): పార్టీలో అన్ని స్థాయిల్లో సమన్వయ లోపం జరిగిందని, దానికి పూర్తి బాధ్యత తనదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రభుత్వంలో ఉన్నపుడు పూర్తికాలం ప్రభుత్వ కార్యక్రమాల్లో తలమునకలు కావటం వల్ల పార్టీకి పూర్తి సమయం కేటాయించలేకపోయామని చెప్పారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయిదాకా అన్నిహోదాల్లో పార్టీ ప్రతినిధులే అధికారంలో ఉండటం, వివిధ స్థాయిల్లో ప్రజాప్రతినిధులుగా ఉన్న నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు సంతృప్త స్థాయిలో ఉన్నారని భావించామని తెలిపారు. అలాకాకుండా పార్టీని సంస్థాగతంగా నిర్మించి, అన్ని స్థాయిల్లో సమన్వయం చేయాల్సి ఉండాల్సిందని వివరించారు. తమను ఓడించి ప్రజలు తప్పుచేశారని కొంతమంది బీఆర్ఎస్ నేతలు అక్కడక్కడా మాట్లాడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందని, అలా ప్రజలను తప్పుపట్టడం సరైనది కాదని పార్టీ శ్రేణులకు హితవు పలికారు. తెలంగాణ ఉద్యమ కాలంలో, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారనే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులతో కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై విశ్లేషించి, పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు పూర్తిస్థాయిలో తిరస్కరించలేదని, కచ్చితంగా గెలుస్తామనుకున్న జిల్లాల్లో విభిన్న ఫలితాలు నిరాశ పరిచాయని తెలిపారు. కుంగిపోకుండా నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి ఆశీర్వాదాలు పొందేందుకు పోటీపడాలని, అదే నిజమైన రాజకీయ స్ఫూర్తి అని వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఇచ్చిన 39 ఎమ్మెల్యేల స్థానాలు తక్కువేమీ కాదని, 14 స్థానాల్లో కేవలం వందలు, వేల ఓట్ల తేడాతో ఓడామని, అవి కూడా గెలిస్తే పరిస్థితి వేరుగా ఉండేదని › 2వ పేజీలో


## మాపై కోపాన్ని రైతుల మీద చూపొద్దు

రైతాంగాన్ని కాపాడండి.. యాసంగికి నీళ్లు ఇవ్వండి

పంట దిగుబడి తగ్గించొద్దు: మాజీ స్పీకర్ పోచారం

› 2

# కొయినా నీళ్ల వెనుక మహా మతలబు



కొయినా నీరు మనకు రావాల్సింది కర్ణాటక నుంచే

ఆ నీటితో కర్ణాటక కరెంటు ఉత్పత్తి చేసుకొనే వీలు

నీటికి బదులుగా మహారాష్ట్రకు కరెంటు ఇచ్చేది తెలంగాణ

30 టీఎంసీలతో కొయినాలో 1200 మి. యూనిట్ల ఉత్పత్తి

మన కొరత పూడ్చేందుకే బహిరంగ మార్కెట్లో కొనుగోలు

ఒప్పందం కుదిరితే మహారాష్ట్ర కోసం కూడా కొనాల్సిందే

ఆ మొత్తానికి బహిరంగ మార్కెట్లో రూ.700 కోట్లు

మనకొచ్చే నీటితో పైసా ఖర్చు లేకుండా కర్ణాటకలో కరెంటు

ఒప్పందం భారం మోయాల్సింది మాత్రం తెలంగాణే

మహారాష్ట్రతో ఒప్పందం కుదిరితే జరుగబోయేది ఇదే

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): ఎక్కడో మహారాష్ట్రలోని పశ్చిమ కనుమల్లో కొయినా డ్యాం.. అక్కడి నుంచి అవసరం లేకున్నా తెలంగాణ 30 టీఎంసీల నీళ్లు అడుగుతున్నది. అందుకు బదులుగా ఆ 30 టీఎంసీల నీటితో కొయినాలో ఎంత కరెంటు ఉత్పత్తి చేస్తారో అంత కరెంటు ఇస్తామని ఆఫర్ ఇస్తున్నది. మనదగ్గర మిగులు కరెంటేమీ లేదు. మనమే రోజూ బహిరంగ మార్కెట్లో కరెంటు కొంటున్నాం. కొయినాలో 1 టీఎంసీతో 40 మిలియన్ యూనిట్ల కరెంటు ఉత్పత్తి చేస్తున్నారు. ఆ లెక్కన 1200 మిలియన్ యూనిట్ల కరెంటును బహిరంగ మార్కెట్లో కొనాలంటే తెలంగాణ తక్కువలో తక్కువ రూ.700 కోట్లు ఖర్చు చేయాలి. ఇది పైన కనిపించే లెక్క.. అసలు లెక్క మరొకటి ఉన్నది. కొయినా నుంచి మనకు నీరు రావాలంటే కర్ణాటక మీదుగానే రావాలి. ఆ రాష్ట్రంలోని నారాయణపూర్, ఆల్మట్టి వంటి డ్యాములను దాటుకొంటూ రావాలి. తెలంగాణ కొన్న నీరు కదా అని కర్ణాటక ఊరికే దిగువకు వదులుతుందా? ఆ నీటిని వదిలేటప్పుడు ఎంచక్కా టర్బైన్లను తిప్పి కరెంటు తయారు చేసుకొంటుంది. అంటే మనం రూ.700 కోట్లు పెట్టి కొనుక్కొనే నీటితో కర్ణాటక పైసా ఖర్చు లేకుండా కరెంటు తయారుచేసుకొంటుందన్నమాట. ఇదీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెగ హడావిడి చేస్తున్న ఒప్పందం వెనుక ఉన్న అసలు రహస్యం. ప్రస్తుతం తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్న థర్మల్, జల విద్యుత్తు కేంద్రాలు, కేంద్రం నుంచి వస్తున్న విద్యుత్తు, ఇతర సంస్థలతో చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు, సౌర › 3వ పేజీలో




# వ్యవసాయ మోటర్లకు జియో ట్యాగింగ్

- క్షేత్రస్థాయి విద్యుత్తు సిబ్బందికి ఆదేశాలు
- ఫిబ్రవరి 28లోగా ట్యాగింగ్ పూర్తికి ఆదేశం
- వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టేందుకేనా?

హైదరాబాద్/కరీంనగర్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని వ్యవసాయ మోటర్లకు జియో ట్యాగింగ్ చేయడం మొదలయ్యింది. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ఏఈ, సబ్ ఇంజినీర్లతోపాటు లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్ స్థాయి ఉద్యోగులందరూ ఇందులో పాల్గొనాలని, ట్యాగింగ్ మొత్తం ఫిబ్రవరి 28లోగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ అయ్యాయని సమాచారం. పై నుంచి వచ్చిన ఆదేశాల ప్రకారం ఎస్ఈ, డీఈల పరిధిలో సమావేశాలు ఏర్పాటుచేసి జియో ట్యాగింగ్ ఎలా చేయాలనేది వివరిస్తున్నారు. ప్రతి వ్యవసాయ మోటర్ దగ్గరికి వెళ్లి సిబ్బంది సెల్‌ఫోన్‌లో ఉన్న యాప్‌లో మీటర్ వివరాలను నమోదు చేసి జియో ట్యాగ్ చేయాలని తెలుపుతున్నారు. తద్వారా › 3వ పేజీలో

- 'అరేబియన్' నెక్లెస్



*రూ.17,840 కోట్లతో ముంబైలో నిర్మించిన 21 కిలోమీటర్ల పొడవైన 'అటల్ సేతు'ను శుక్రవారం ప్రధాని మోదీ ప్రారంభించారు. తీరరేఖ వెంబడి బంగారుతీగలా మెరిసిపోతున్న ఈ వంతెన దేశంలోనే అతిపెద్ద సీ-బ్రిడ్జి.*

## ఒక్క టెస్టుతో 18 క్యాన్సర్ల గుర్తింపు

› 7

కొత్త డీఎన్ఏ అభివృద్ధి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| | 92 | 165 |
| ₹ 73 | Retail Live Bird kg | Skin Less kg |
| | 114 | 188 |

Conditions Apply

Issued in the interest of consumers


# గ్యారెంటీ దరఖాస్తులు గాయబ్!

మర్లంపేట గ్రామస్థుల దరఖాస్తుల కట్ట మిస్సింగ్

ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ కొట్టుకున్న జీపీ కార్యదర్శులు

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

సిరిసిల్ల జిల్లాలో ఘటన



బోయినపల్లి, జనవరి 12 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారెంటీల అమలుకోసం ఆర్భాటంగా తీసుకొన్న ప్రజాపాలన దరఖాస్తులపై అంతులేని నిర్లక్ష్యం కొనసాగుతున్నది. మొన్నటికి మొన్న హైదరాబాద్‌లో రోడ్లపై అర్జీలను పడేసిన ఘటన మరువకముందే ఇలాంటి సంఘటనే రాజన్నసిరిసిల్ల జిల్లాలో వెలుగులోకి వచ్చింది. బోయినపల్లి మండలం మర్లపేటకు చెందిన దరఖాస్తుల కట్ట మాయంకాగా.. ఈ విషయం ఇద్దరు పంచాయతీ కార్యదర్శుల మధ్య ఘర్షణకు దారితీసింది. పరస్పరం కొట్టుకొని ఠాణా మెట్లెక్కడం కలకలం రేపింది. వివరాల్లోకెళితే, బోయినపల్లి మండలం మర్లపేట కార్యదర్శి రాయినేని లక్ష్మణ్ సెలవుపై వెళ్లగా పక్క గ్రామానికి చెందిన › 3వ పేజీలో

## పకడ్బందీగా డాటా ఎంట్రీ

అన్ని శాఖలు పంచుకొని లోపాలు సరిదిద్దాలి

సబ్‌కమిటీ సమావేశంలో మంత్రుల ఆదేశాలు

› 3

## టీసీఎస్, ఇన్ఫోసిస్‌లోనూ ఉద్యోగాల కోతలు

మూడు నెలల వ్యవధిలో 11,781 మందికి ఉద్వాసన

టీసీఎస్‌లో 5,680, ఇన్ఫీలో 6,101 మందికి పింక్ స్లిప్

ఆడిబుల్‌లో 5% లేఆఫ్

అమెజాన్ కంపెనీల్లో వారంలో మూడో విడత తొలగింపులు

సిటీ గ్రూప్‌లో రెండేండ్లలో 20 వేల మందిపై వేటు

› 7

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సభ్యుల నియామకానికి నోటిఫికేషన్

**18 వరకు దరఖాస్తులకు అవకాశం.. నెలలోగా నూతన కమిషన్**

హైదరాబాద్, జనవరి 12 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చైర్మన్‌తోపాటు సభ్యుల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన ఔత్సాహికులు ఈ నెల 18 సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అంటే నెలలోపే టీఎస్‌పీఎస్సీకి నూతన చైర్మన్, సభ్యులను ప్రభుత్వం నియమించే అవకాశం ఉన్నదని భావిస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డితోపాటు సభ్యులు ఇటీవల చేసిన రాజీనామాలకు గవర్నర్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో సీఎస్ శాంతికుమారి ఈ నోటిఫికేషన్ జారీ చేశారు. అభ్యర్థులు www.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి › 8వ పేజీలో

## రద్దు దిశగా 193 మార్కెట్ కమిటీలు?

ఇప్పటికే అంతర్గతంగా చర్యలు ప్రారంభం

క్యాబినెట్, అసెంబ్లీ ఆమోదం తప్పనిసరి

ప్రస్తుత చట్టంలో మార్పులు చేయాలి

› 3